క్లుప్తంగా

రేపు సీపీఎం నియోజకవర్గ స్థాయి సమావేశం

నకిరేకల్ : సీపీఎం నియోజకవర్గ స్థాయి సమావేశం ఈ నెల 6వ తేదీన నకిరేకల్‌లోని కమల్ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల శనివారం తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు హాజరవుతున్నందున జిల్లా కమిటీ సభ్యులు, మండల శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల బాధ్యులు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

చండూరు: మునుగోడు ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న కోరారు. శనివారం వారు వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. వివిధ పార్టీలకు చెందిన యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రాంగోపాల్, లతీఫ్ పాషా, యువజన నాయకులు మొగుదాల రవి, యూనస్, గణపతి, అజీమ్, చరణ్, శ్రీకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దోమపల్లి వాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న సుభాష్

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంలోని దోమల్లపల్లి గ్రామానికి చెందిన కొప్పు సుభాష్ చంద్రబోస్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అందజేసింది. ఉపాధ్యాయ వృత్తిలో ఉండే మానసిక, శారీరక ఒత్తిడి వారి జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది.. అనే అంశంపై ప్రొఫెసర్ శంకర్ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు డాక్టరేట్ లభించినట్లు సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

మాజీ ఎంపీటీసీకి పీహెచ్‌డీ పట్టా



పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న వేణుకుమార్

నల్లగొండ : కొండాపురం మాజీ ఎంపీటీసీ వేణుకుమార్‌కు డాక్టరేట్ దక్కింది. కొండాపురం గ్రామం చేనేత కార్మిక కుటుంబానికి చెందిన రవీందర్ ,శేషమ్మల కుమారుడు అవ్వారు వేణుకుమార్. జాగ్రఫీ విభాగంలో ఛేంజ్ డిటెక్షన్ లాండ్ యూజ్ లాండ్ కవర్ ఏ కేస్ స్టడీ ఆఫ్ నల్లగొండ డిస్ట్రిక్ట్ -ప్రపంచీకరణ దశలో భూమిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పరిశోధనలు చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ పట్టా ప్రకటించింది.ఈ డాక్టరేట్ పట్టాను ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా వేణుకుమార్ అందుకున్నారు.

సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక

రామగిరి(నల్లగొండ): మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరిగిన అంతర్ కళాశాలల కబడ్డీ పోటీల్లో ఎన్జీ కళాశాల బాలుర జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచినట్లు పీడీ మల్లేష్ తెలిపారు. అదే విధంగా మహిళల జట్టు ద్వితీయ స్థానంలో నిలించందని తెలిపారు. త్వరలో జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో కళాశాలకు చెందిన కె.కోటేష్, సీహెచ్. రవితేజ, కె.అంజలి, ఆర్.అనూష, సీహెచ్, అఖిల ఎంజీయూ తరఫున ఆడనున్నట్లు పేర్కొన్నారు.

'కూసుకుంట్ల' గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మర్రిగూడ: మునుగోడు నియోజకవర్గంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని గ్రామ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు. శనివారం దామెరభీమనపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. . కార్యక్రమంలో నడిమింటి శ్రీను, మలిగిరెడ్డి కృష్ణారెడ్డి, నరసింహా, నాగిరెడ్డి, వెంకటయ్య, రమేష్, వెంకట్‌రెడ్డి, రవి, మహేష్, రాజు, పెద్దయ్య, రాఘవరెడ్డి, గిరి, శివ, శ్రీకాంత్, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు మృతి

కనగల్: మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోన రామారావు శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. రామారావు మృతదేహాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించాడు. కార్యక్రమంలో కనగల్ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం గౌడ్, పాల్గొన్నారు.

పేలిన కెమికల్ రియాక్టర్

చిట్యాల: చిట్యాల పట్టణ పరిధిలో ఐడియల్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో శనివారం వేస్టేజ్ కెమికల్స్ రియాక్టర్ అకస్మాత్తుగా పేలింది. దీంతో భారీ శబ్దంతో రియాక్టర్‌లోని కెమికల్స్ గాలిలోకి విడుదలయ్యాయి. రియాక్టర్‌లో గాలి పీడనం ఎక్కువ కావడంతో పేలుడు సంభవించినట్లు పరిశ్రమ ఉద్యోగులు తెలిపారు. ప్రమాద స్థలాన్ని నార్కట్‌పల్లి సీఐ మహేష్, చిట్యాల డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్‌లు పరిశీలించారు. పేలుడు జరిగిన సమయంలో రియాక్టర్ వద్ద ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదని వారు పేర్కొన్నారు.

వంద రోజుల్లోనే హామీలు నెరవేరుస్తాం

- బీఆర్ఎస్ హామీలు నమ్మి మళ్లీ మోసపోవద్దు
- నల్లగొండలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీ స్కీంలతోపాటు మేనిఫెస్టోలో ఉంచే హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్లగొండ పట్టణంలోని 18, 19, 42 వార్డుల్లో కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో కోలాట బృందాల కలిసి పార్టీ శ్రేణులు కోమటిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. 18 వార్డు అమూల్య కాలనీలో మహిళతో కలిసి కోమటిరెడ్డి కోలాటం ఆడారు. అనంతరం గడపగడపకూ వెళ్లి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని కోరారు. పదేళ్లుగా అధికారంలో ఉండి పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా మరోసారి మోసం చేసేందుకు వస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ఏ స్థాయిలో ఉన్న తనకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండను మర్చిపోనని పేర్కొన్నారు. సిద్దిపేట, సిరిసిల్లను మించి నల్లగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, 18వ వార్డు కౌన్సిలర్ గడిగ హిమబిందుశ్రీనివాస్, 19 వార్డు కౌన్సిలర్ గణేష్, సూరెడ్డి సరస్వతి, ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, నాగమణి, పాశం నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

పట్టణంలోని 5వ వార్డులో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున శనివారం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పున్న పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రేకల భద్రాద్రి, అవుట రవీందర్, పున్న వెంకన్న, కంచర్ల ఆనందరెడ్డి, సంజయ్,వంశీ, ఇబ్రహీం, సైదులు, జానయ్య, రిజ్వాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రిటైర్డు ఉద్యోగులు

నియోజక వర్గంలోని వివిధ పార్టీలకు చెందిన రిటైర్డు అధికారులు, ఉద్యోగులు శనివారం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిప్పర్తి, కనగల్, నల్లగొండల నుంచి దాదాపు 600 మందికిపైగా కాంగ్రెస్‌లో చేరారు. రిటైర్డు ఆర్డీవో ప్రవీణ్‌నాయక్, జీహెచ్ఎంసీ రిటైర్డు డిప్యూటీ కమిషనర్ బుర్రికృష్ణశేఖర్, రిటైర్డు తహసీల్దార్ తక్కెలపల్లి జంగయ్య, కత్తుల ఎల్లేశం పార్టీలో చేరగా ఎంపీ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 45వ వార్డుకు చెందిన డా. ఎ. ఎ. ఖాన్‌తోపాటు మరో 100 మంది కూడా కాంగ్రెస్‌లో చేరారు.

యువజన కాంగ్రెస్ నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడిగా శివ



చిక్కుల శివ

నార్కట్‌పల్లి :యువజన కాంగ్రెస్ నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడిగా ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిక్కుల శివను నియమిస్తూ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం నార్కట్‌పల్లిలోని ఓ హోటల్‌లో శివకుమార్‌కు నియమక పత్రాన్ని అందజేశారు. రాబోయో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఉషయ్యకు శివ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉషయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి, భరత్, యానాల రాంరెడ్డి, వేముల వెంకన్న, బోడిగస్వామి, రాజశేఖర్‌రెడ్డి, సత్తయ్య తదితరులున్నారు.

రెండో రోజు ఐదు నామినేషన్ల దాఖలు





నామినేషన్ సమర్పిస్తున్న ఆలిండియా ఫార్వర్డు బ్లాక్ అభ్యర్థి సైదులు, స్వతంత్ర అభ్యర్థి రేఖల సైదులు

నల్లగొండ : సాధారణ ఎన్నికలకు రెండో రోజైన శనివారం నల్లగొండ అసెంబ్లీకి ఐదుగురు అభ్యర్థులు ఏడు నామినేషన్లు దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా మాజీ ఐఏఎస్ బొల్లేటి ప్రభాకర్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. అదే విధంగా ఆలిండియా ఫార్వర్డు బ్లాక్ పార్టీ తరపున వడ్డెబోయిన సైదులు నామినేషన్ దాఖలు చేయగా స్వతంత్ర అభ్యర్థులుగా గండికోట వెంకట లక్ష్మణ్, చింతకిందిస్వామి కుమార్‌లు ఒక్క సెట్ నామినేషన్ వేశారు. రేఖల సైదులు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. రెండు రోజుల్లో ఏడుగురు నామినేషన్లు సమర్పించగా 9సెట్ల నామినేషన్లు వచ్చాయి.

నకిరేకల్‌లో రెండు..

నకిరేకల్ : నకిరేకల్ ఆర్ఓ కార్యాలయంలో రెండో రోజు శనివారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇండింపెంట్లుగా బోడ అశ్విన్, పి.మధు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్‌కు అందజేశారు.

మునుగోడుకు ఐదు..

చండూరు : చండూరు ఆర్ఓ కార్యాలయంలో రెండో రోజు శనివారం మునుగోడు అసెంబ్లీకి ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. నలుగురు స్వతంత్ర అభ్యర్థులుగా బెరే వెంకటేష్(నారాయణపురం మండలం మహ్మదాపురం) బొల్లేపల్లి నరేష్ ,(గట్టుప్పల మండల కేంద్రం), ఊదరి మల్లేశం(చౌటుప్పల్ మండలం తంగడపల్లి), మెగావాత్ చందు(మర్రిగూడ మండలం అజిలాపురం) ఉండగా. సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కర్నాటి వెంకటయ్య గౌడ్ (మర్రిగూడ మండలం దామర భీమనపల్లి) ఉన్నారు. మొత్తంగా ఇప్పటి వరకు 8మంది నామినేషన్ వేశారు.

వచ్చే ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టాలి



చీకటిగూడెంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి: వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ధీమా వ్యక్తం చేశారు. కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం, ఉప్పలపహాడ్ గ్రామాల్లో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్‌లతో కలసి శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తే నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కేతేపల్లి జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం వెంకట్‌రెడ్డి, చిమట వెంకన్న, బడుగుల శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీ నర్మదనాగేశ్వరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్‌కు ఓటేయాలి

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. శనివారం మండలంలోని భాస్కర్లబాయి, పిట్టంపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలన, నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు. పరడ గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు నకిరేకల్‌లో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు చెరుకు సుధాకర్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పనస సైదులు, చిన్నపాక పరుశురాములు, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, గోగుల నర్సింహ, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, జానీపాష, పల్నాటి నరేందర్‌రెడ్డి, గుండమల్ల పురుషోత్తం ఉన్నారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

శాలిగౌరారం: కోమటిరెడ్డి బ్రదర్స్‌పై నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవకాశవాద రాజకీయ నాయకుడిగా మారిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, కోమటిరెడ్డి బ్రదర్స్ అభిమానులు చిరుమర్తి లింగయ్యకు తగిన బుద్ధి చేప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో డీసీసీ నాయకుడు గూని వెంకటయ్య, వల్లాల సర్పంచ్ షేక్ ఇంతియాజ్, ఉపసర్పంచ్ సైదులు, నాయకులు గోదల వెంకట్‌రెడ్డి, కడారి అంజయ్య, దొంతూరి శంకరయ్య, అయితగోని వెంకన్న, గుత్తా రవీందర్‌రెడ్డి, చాడ జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపిక

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ప్రేరణ పాఠశాలకు చెందిన షఫా అండర్ 14 రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఏమిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం షిఫాను పాఠశాల సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఆంథోని భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి బ్రదర్స్‌పై విమర్శలు తగవు

- నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం



చిట్యాలలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం

నకిరేకల్: నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కోమటిరెడ్డి బ్రదర్స్, నేతి విద్యాసాగర్‌పై అసత్య ఆరోపణలు, విమర్శలు చేయడాన్ని నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ఖండించారు. నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభంజనంతో ఎక్కడ ఓడిపోతాననే భయంతో మాట్లాడుతున్నారని అన్నారు. నకిరేకల్‌లో అధికార బీఆర్ఎస్ పార్టీ వారు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా మా గెలుపును ఆపలేరన్నారు. సమావేశంలో నాయకులు నకిరేకంటి ఏసుపాదం, బచ్చుపల్లి గంగధర్ రావు, గాజుల సుకన్య, బోళ్ల వెంకట్‌రెడ్డి, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస కరుణాకర్ రెడ్డి, కొండ వెంకన్న, మాద యాదగిరి, గాదగోని కొండయ్య, గున్నెబోయిన యాదగిరి యాదవ్, దుబ్బాక యాదగిరి రెడ్డి, చౌగోని శ్రీను, గునగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం

చిట్యాల: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆ పార్టీ నకిరేకల్ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాలలో శనివారం ఆయన ఏఐసీసీ పరిశీలకుడు పర్వేజ్, రాష్ట్ర శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌తో కలిసి స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపాలిటీ అధ్యక్షుడు జడల చినమల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డీసీసీ నాయకులు పోకల దేవదాసు, శేపూరి యాదయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, అంతటి వెంకటేష్‌గౌడ్, బట్టు అయిలేష్, మేడిశెట్టి ఉమాశంకర్, దేశపాక రాజేష్, తాడూరి చంద్రం, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కోనసం అశోక్, జిట్ట చిన్నస్వామి, జిట్ట భిక్షం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కేతేపల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. శనివారం రాత్రి మండలంలోని కాసనగోడు, బొప్పారం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరంతరం అందుబాటులో ఉండే తనకు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, ఎంపీటీసీలు పి.ఇందిరదయాకర్‌రెడ్డి, బొజ్జ సుందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు కె.మోహన్, గుత్త మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



మునుగోడు : నగదు అందజేస్తున్న సర్పంచ్

మునుగోడు: మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన ఓగ్గు నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. అంత్యక్రియల నిమిత్తం ఆ గ్రామ సర్పంచ్ తాటికొండ సంతోషసైదులు, అదే గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు శనివారం పదివేల రూపాయల చొప్పున రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఆ గ్రామ ఉప సర్పంచ్ ఏరుకొండ శ్రీను పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్: మండల పరిధిలోని షాబుల్లాపురం గ్రామానికి చెందిన సోము కోటయ్య ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందాడు. గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి రూ.27000 నగదును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే కోటయ్య చనిపోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కందుల జంగయ్య కోటయ్య చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మన్నెం రాంబాబు, కారింగు స్వామి, రాపోలు వెంకటేష్, కోల స్వామి, కారింగు చక్రధర్ గౌడ్, యాకాలపు నాగార్జున్, సురవరం కొండల్, సురవరం మహేష్, సురవరం లింగయ్య, అంజయ్య, జానయ్య, యాదయ్య పాల్గొన్నారు.

స్నేహితురాలికి ఆర్థిక చేయూత

చిట్యాల: పట్టణానికి చెందిన పోకల ఏసమ్మ ఇటీవల కాలుకు గాయమై చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న ఆమెతో కలిసి చదువుకున్న 1994–95 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు శనివారం పది వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోనేటి ఎల్లయ్య, కూరెళ్ల లింగస్వామి, దాసరి నర్సింహ, చొప్పరి శ్రీనివాస్, చాంద్‌పాష, జెట్టి సైదులు, గంటిపాక ముత్యాలు, మేడి సుధాకర్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



తిప్పర్తి : ఓటరును అభ్యర్థిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ టూటౌన్: ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, ఆ పార్టీ నల్లగొండ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, ఏపీ సంఘటన మంత్రి మధుకర్ అన్నారు. శనివారం నల్లగొండలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. గ్రామాలు మున్సిపల్ పట్టణాలను కేంద్రం మంజూరు చేసిన నిధులతోనే అభివృద్ధి జరిగిందని విషయాలను ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, నూకల నర్సింహారెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్ పోతెపాక సాంబయ్య, నూకల వెంకటనారాయణ రెడ్డి, దాయం భూపాల్ రెడ్డి, నిమ్మల రాజశేఖర్ రెడ్డి, కంకణాల నాగిరెడ్డి, బొజ్జ నాగరాజు, రావిరాల వెంకట్ దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి, కంచర్ల మాటలు నమ్మొద్దు

ఇతర నియోజకవర్గాల నుంచి వచ్చిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి మాటలు నమ్మొద్దని నల్లగొండ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్ ప్రజలను కోరారు. శనివారం నల్లగొండ పట్టణంలోని కేశరాజు పల్లి, పాత పల్లె రాంనగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు బొజ్జ జానేష్, శ్రీను, సైదులు, రాజేష్, అశోక్, వంగూరి రాఖి, ఆవుల మధు, గాలి శ్రీనివాస్ ఏరుకొండ హరి,సహదేవ్ పాల్గొన్నారు.

బీజేపీకి అవకాశం ఇవ్వాలి

రామగిరి(నల్లగొండ): వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శనివారం తిప్పర్తి మండలం రాజుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సదర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికీ తిరిగి కేంద్రం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో వినయ్‌కుమార్, వంగూరి రవి, మల్లయ్య, గంగాధర్, శ్రీనివాస్‌చారి, నాగార్జున్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అభ్యర్థులను ప్రశ్నించాలి



మాట్లాడుతున్న డెవిడ్‌కుమార్

నకిరేకల్ : ప్రజా ఎజెండా సమస్యలపై ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రశ్నించాలని సీపీఐఎంఎల్ న్యూడెమక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డెవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో శనివారం జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం, ఉపాధి అంశాలపై నిలదియాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు ఇందురు సాగర్ , జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, మామిడి వెంకటేశ్వర్లు,చారి, బొంగరాల నర్సింహ్మా, పవన్, జానయ్య, వెంకటేష్, అయోధ్య, చెరుకు సైదులు, పసుపులేటి సోమయ్య, బండారు వెంకన్న, అనిల్ పాల్గొన్నారు.


కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విమర్శిస్తే తిరగనివ్వం

- మాజీ జెడ్పీటీసీ అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి : కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విమర్శిస్తే నకిరేకల్ నియోజకవర్గంలో తిరగనివ్వమని మాజీ జెడ్పీటీసీ అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య హెచ్చరించారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకోమటిరెడ్డి బ్రదర్స్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చిరుమర్తి లింగయ్య ఓడిపోతామనే భయంతో కోమటిరెడ్డి బ్రదర్స్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే సహించేది లేదన్నారు. నకిరేకల్ ఎస్సీ రిజర్వ్ కావడంతో టికెట్ ఇప్పించి గెలిపించుకుంది ఎవరో గుర్తు చేసుకోవాలన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ పుట్టిన ఊరుతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంతో మందికి మేలు చేశారని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్‌రెడ్డి, కొంపెల్లి సైదులు, సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ ఐతరాజు యాదయ్య, రాజశేఖర్‌రెడ్డి, పుల్లెంల అచ్చాలు, వడ్డే భూపాల్‌రెడ్డి, సత్తయ్య, భరత్, జ్ఞానేశ్వర్, గిరి, రామ్‌రెడ్డి, అజీజ్, ప్రజ్ఞాపురం సత్తి పాల్గొన్నారు.

అందరి చూపు కాంగ్రెస్ వైపు

- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



మునుగోడు: కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: రాష్ట్రంలోని నాయకులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని ఆ పార్టీ మునుగోడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 100మంది అనుచరులతో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలని తిప్పికొట్టేందుకు ఓటర్లు అంతా ఒకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు ఎన్ని ప్రయత్నాలు చేసినా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచేది కేవలం 20స్థానాలు మాత్రమే అని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పోలగోని సత్యంగౌడ్, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, జాల వెంకన్న, భీమనపల్లి సైదులు, బూడిద లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.

సహకరించండి.. అండగా ఉంటా

చండూరు(గట్టుప్పల్) : ఎన్నికల్లో తనకు సంపూర్ణంగా సహకరించాలని కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని డీసీసీ ప్రధాన కార్యదర్శి దండు యాదగిరి ఇంటికి వచ్చి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజీనామా చేసిన విషయం గుర్తు చేశారు. తన ప్రాణం ఉన్నంత వరకు మునుగోడును వదిలిపెట్టి పోయేది లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రావుల రమేష్, భీమగాని మల్లేశం, సామల యాదయ్య, నామని బుచ్చయ్య ఆది, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

కనగల్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ మందడి రామచంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అమ్మగూడెం, బొమ్మేపల్లి గ్రామాలకు చెందిన 150 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆయన సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో ఈ సారి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి భారీ విజయం ఖాయమని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఇదేనన్నారు. కార్యక్రమంలో గానంతల రామిరెడ్డి, పగిడిపాటి సత్తయ్య, కొండ సైదులు, కట్ట కోటిరెడ్డి, కుందూరు కోటిరెడ్డి, గోగు శంకర్, సింగం నరేష్, పల్లగొని సైదులు, దుబ్బ గిరి, తాటికొండ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే మునుగోడు అభివృద్ధి



పార్టీలో చేరిన వారితో కృష్ణారెడ్డి

మునుగోడు: బీజేపీతోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మునుగోడు మండల కేంద్రంతో పాటు కొతులారం, చీకటిమామిడి తదితర గ్రామాలకు చెందిన దాదాపు 100 మందికిపైగా శనివారం ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని విమర్శించారు. దానిని గమనించిన యువకులు, మేధావులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు రాజీనామా చేసి బీజేపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సురిగి నర్సింహ గౌడ్, కందుల సూర్యప్రకాష్, కందుల నరేష్, అనిల్, శ్రీను ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్ రెడ్డి నల్లగొండ పట్టణంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కంచర్ల రమాదేవి కోరారు. శనివారం పట్టణంలోని 48 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్లలోనే ప్రభుత్వం నుంచి రూ.1350 కోట్లు తెచ్చి నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యామ కవితా దయాకర్, మాలె శరణ్యారెడ్డి, మందడి లిఖిత, మాజీ ఎంపీపీ దైద రజిత, మామిడి పద్మ, గాలి రాధిక, కంచర్ల విజయ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని 19వ వార్డు నుంచి కాంగ్రెస్‌కు చెందిన 50కుటుంబాలు శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండలో చేసిన అభివృద్ధిని చూసి యువత పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి భూపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 12వ వార్డు ఇన్‌చార్జి జనార్దన్‌రావు, నిమ్మనగోటికృష్ణయ్య, బాలు, సాయి, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ సెంటర్‌కు పుస్తకాల బహూకరణ

నల్లగొండ: జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో మహిళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్‌కు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి శనివారం 64 పుస్తకాలను బహూకరించారు. అందులో ప్రధానంగా భారత రాజ్యాంగం, భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర, లిటిల్ బ్రౌన్ హ్యాండ్ బుక్, సైన్స్ వెలుగులు, వేమన పద్యాలు, శాసన సభలో ప్రముఖుల ప్రసంగాలు, నోబెల్ సైంటిస్టులు, ఖగోళ శాస్త్రం, వినోదం, విజ్ఞానం తదితర పుస్తకాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.